# సాగునీరు విడుదల చేయాలని

# రైతుల ఆందోళన




**అమరచింత, నవభూమి:-** సాగునీరు విడుదల చేయాలని రైతులు ఆందోళన బాటపట్టారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ కింద పంటలు సాగు చేసుకున్న రైతులకు ఇంకా రెండు వారాలపాటు సాగునీరు విడుదల చేయాలని జూరాల ప్రాజెక్టు ప్రధాన రహదారిపై అమరచింత, మస్తీపూర్, నందిమల్ల, మూలమల్ల, సింగంపేట తదితర గ్రామాలకు చెందిన రైతుల పెద్ద ఎత్తున భారీ కేడ్లను అడ్డంగా వేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ యాసంగి పంట సాగు చేసే సమయంలో ఏప్రిల్ చివరి వరకు సాగునీరు విడుదల చేస్తామని చెప్పిన అధికారులు మార్చి రెండో వారం నుంచే సాగునీటి సరఫరాలో ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు తమ పంటలు పొట్ట దశలో ఉన్నాయని ఇంకా రెండు వారాలు సాగునీరు విడుదల చేస్తే తప్ప వేల ఎకరాల్లో సాగుచేసిన వరి పంట చేతికి వచ్చే పరిస్థితి లేదన్నారు. జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేసేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని, భారీకేట్లతోపాటు ముల్లకంపను అడ్డంగా వేసి రోడ్డుపై బైఠాయించారు. దీంతో పెద్ద ఎత్తున ప్రాజెక్టు ఇరువైపులా అర కిలోమీటర్ వరకు వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమాచారం అందుకున్న అమరచింత పోలీసులు ఆందోళన వద్దకు వచ్చి రైతులకు నచ్చజెప్పిన వినలేదు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇక్కడికి వచ్చి సాగునీటి విడుదలపై స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు కదిలేది లేదని రైతులు తెగేసి చెప్తున్నారు.

# డేంజర్ బెల్స్

**మహబూబ్‌నగర్, నవభూమి:-** పాలమూరు జిల్లాలోని మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో నీటి నిల్వలు తగ్గిపోయాయి. రెండున్నర టీఎంసీలు నిల్వ ఉండే ఈ ప్రాజెక్టులో ప్రస్తుతం అర టీఎంసీ నీళ్లు మాత్రమే నిల్వ ఉన్నాయి. దీంతో సాగు, తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం నెలకొన్నది. ఒకవైపు సాగర్‌లో నీళ్లు ఫుల్‌గా ఉండడంతో రైతులు యాసంగిలో పంటలు పెద్ద ఎత్తున సాగు చేశారు. ప్రస్తుతం నీటిమట్టం తగ్గడంతో పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా తయారైంది. మరోవైపు ఎండాకాలంలో మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల తాగునీటి అవసరాల కోసం మిషన్ భగీరథకు ఈ నీటిని మళ్లిస్తారు. కాగా ప్రస్తుతం సాగర్ డెడ్ స్టోరేజీకి చేరడంతో ఇటు రైతుల్లో.. అటు ప్రజల్లో సందిగ్ధం నెలకొన్నది. చివరి తడికి వారం రోజుల్లో నీటిని విడుదల చేయకపోతే వందలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయే ప్రమాదం లేకపోలేదు. మరోవైపు ఊకచెట్టు వాగు ఎండిపోవడంతో పరీవాహక ప్రాంత రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. 13.2 అడుగుల నీటిమట్టం కోయిల్‌సాగర్‌ర ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమ ట్టం 32 అడుగులు కాగా.. మంగళవారం నాటికి 13.2 అడుగులుగా నమోదైంది. ప్రాజె క్టు ఆయకట్టు కింద ఉన్నటువంటి రైతులకు అధికారులు ఇప్పటివరకు ఐదు విడుతలుగా నీటిని వదిలారు. ప్రస్తుతం ఆయకట్టు రైతులకు నీటిని విడుదల చేయడం సాధ్యం కాదని ప్రాజెక్టు ఈఈ ప్రతాప్‌సింగ్ 'నమస్తే తెలంగా'కు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నిల్వ ఉన్న నీటిని తాగునీటి అవసరాల నిమిత్తం ఉంచినట్లు చెప్పారు. అయితే మరోసారి ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తే పలు ఎకరాల్లో పంటలు చేతికందుతాయని



రైతులు అభిప్రాయపడుతున్నారు. కానీ అధికారులు సాధ్యం కాదని తెగేసి చెబుతున్నారు. ఈ ఏడాది ధికంగా వర్షపాతం నమోదైనా.. కోయిల్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకునీటిని విడుదల చేసినా సర్కారుకు ముందుచూపు లేకపోవడంతో సాగరం వెలవెలబోతున్నది. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యమే అని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ఆయకట్టు ప్రశ్నార్థకం కోయిల్‌సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతుల పరిస్థితి అయోమయంగా తయారైంది. రిజర్వాయర్ కుడి, ఎడమ కాల్వల కింద వందలాది ఎకరాలు సాగయ్యాయి. కానీ నీటి లభ్యత తగ్గిపోవడంతో అధికారులు వారంబంది పద్ధతిలో పంటలకు నీటిని విడుదల చేశారు. దీంతో చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితులు. ఇప్పటికే నీళ్లందక పంటలు ఎండిపోయాయి. మరోవైపు విద్యుత్ కోతలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఆయకట్టు రైతుల పరిస్థితి ఇలా ఉంటే.. వాగు పరీవాహక ప్రాంతాల్లో పంటలు సాగుపై అనిశ్చితి నెలకొన్నది. నీళ్లు అందక వందలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నది.

నవభూమి

పాలమూరు

అనుబంధం

16 ఏప్రిల్,2025 బుధవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


## రజతోత్సవ సభకు కార్యకర్తలు దండులా

# కదలి రావాలి



**మరికల్ నవభూమి:-:** ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సమావేశానికి మరికల్ మండలం నుండి కార్యకర్తలు దండుల కదిలి రావాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో నుండి ప్రతి గ్రామం నుండి గులాబీ సైనికులు దండులా కదిలి వరంగల్ చేరుకోవాలని కోరారు. నారాయణపేట మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి సారథ్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి రజతోత్సవ వాల్‌పోస్టర్లను, స్టిక్కర్లను అతికించి సమావేశంలో పాల్గొన్న విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో వాల్ పోస్టర్లను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల మాజీ వైస్ ఎంపీపీ రవి కుమార్ యాదవ్, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు మతిన్, పట్టణ అధ్యక్షులు సూరిటి చంద్రశేఖర్, నాయకులు సూరుటి శ్రీనివాసులు, కొండారెడ్డి, రామస్వామి, జగదీష్, కర్లీ కృష్ణయ్య, పెంట మీద నర్సింలు, బాలకృష్ణ, మసన్న, ఎలిగండ్ల హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ భూముల తవ్వకాలను నిలిపివేయాలి



## కళ్ళ ముందే కాలిన మొక్కజొన్న పంట.. కన్నీరు పెట్టుకున్న రైతన్న



**అలంపూర్, నవభూమి:- :** ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ళ ముందే కాలి పోతున్న దృశ్యాన్ని చూసి రైతు కంట కన్నీళ్లు ఆగలేదు. వివరాల్లోకి వెళితే ఉండవెల్లి మండలం కంచిపాడు గ్రామానికి చెందిన అచ్చన్న అనే రైతు నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశాడు. పంట చేతికి అందడంతో మొక్కజొన్న కంకులను కోసి, వాటిని పొలంలోనే కుప్పగా పోసి నూర్పిడి చేసేందుకు నిలువ ఉంచాడు. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో పొలంలోని నాలుగు ఎకరాల మొక్కజొన్న పంట సుమారు 40 క్వింటాళ్ల ధాన్యం కాలి బూడిదైపోయింది. ఉదయాన్నే పొలం వైపు వెళ్లి చూడగా పంట పూర్తిగా మట్టిలో కలిసిపోయింది.. అప్పటికే మొక్కజొన్న కంకులు కాలుతూనే ఉన్నాయి. ఆ దృశ్యాన్ని చూసి రైతు లబోదిబో అంటూ గుండె బాదుకున్నాడు. బాధిత రైతును ఆదుకోవాలని తోటి రైతులు ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

## నష్టపోయిన రైతుకు పరిహారమివ్వాలి



**మద్దూరు నవభూమి:-:** భూగర్భ జలాలు అడుగంటడంతో పాటులో ఓల్టేజీ సమస్యలతో ఎండిన పంటలకు ఎకరాకు రూ.40 వేల నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం కొత్తపల్లి మండలం గొర్లోనిబావిలో ఎండిన పంటలను మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోకపోవడం దారు ణం అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్యతోపాటు భూగర్భ జలాలు అడుగంటి చేతికొచ్చిన పంటలు ఎండిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ఇప్పటికైనా స్పందించి ఎండిన పంటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొత్తపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతోపాటు రైతులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీ.. ఇద్దరి మృతి



**అలంపూర్ నవభూమి:-:** అలంపూర్ మండలంలోని జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం మానవపాడు స్టేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. స్థానిక ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద ముందుకు వెళుతున్న లారీని మరో లారీ వెనుకవైపు నుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో లారీ ఓనర్ కం డ్రైవర్ షేక్ హుస్సేన్ భాష (56), క్లీనర్ ఈరన్న (58 ) మృతి చెందినట్టు సమాచారం. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

### ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో

# గన్ని బ్యాగుల అవకతవకలు

**మక్తల్, నవభూమి:- :** మక్తల్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇవ్వాల్సిన గన్ని బ్యాగులలో భారీ మొత్తంలో అవకతవకలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ మక్తల్ నియోజకవర్గ యువజన విభాగం నాయకులు గవినోల నరసింహారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రబీ సీజన్‌లో వరి పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునేందుకు రైతులు మక్తల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి వెళ్తే గన్ని బ్యాగులు ఇవ్వకుండగా రైతులను ఇబ్బందుల పాలు చేయడం ఎంతవరకు సమంజసం%ॐ%? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద ఆయా క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు పండించిన వడ్లను పరిశీలించి తేమ శాతం ప్రకారంగా ఏ రోజు కొనుగోలు కేంద్రానికి రైతు ధాన్యాన్ని తీసుకురావాలనే విషయాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి రైతుకు టోకెన్లు అందజేసి ఖచ్చితమైన తేదీని రైతుకు చెప్పడం తో పాటు రైతుకు అవసరమైన గన్ని బ్యాగులను ఇవ్వాల్సి ఉందన్నారు.కానీ ఎందుకు విరుద్ధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని సిబ్బంది, తమకు ఇష్టం వచ్చిన రైతులకు ఇష్టం వచ్చిన రీతిలో గన్ని బ్యాగులను పంపిణీ చేసి, సామాన్య రైతులకు గన్ని బ్యాగులు ఇవ్వకుండా ఇబ్బందుల పాలు గురిచేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. రైతులు పండించిన వరి పంట కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాల్సిన తేదీలను క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ అధికారులు ధాన్యాన్ని పరిశీలించి రైతన్నలకు టోకెన్లు జారీ చేసి ఎన్ని బ్యాగులను అందించాలని లేనిపక్షంలో భారత రాష్ట్ర సమితి తరపున రైతులకు న్యాయం జరిగేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



### జై బాపు- జై భీమ్-జై సంవిధాన్ ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ

# పాదయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే

**తలకొండపల్లి,ఏప్రిల్ 15,నవభూమి:**-తలకొండపల్లి మండల్ లో " జై బాపు-జై భీమ్-జై సంవిదాన్" ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు జెండా ఎగరవేసి ప్రారంభించారు.తలకొండపల్లి మండల్ జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ ఇన్చార్జి ఏనుగు జగ్గారెడ్డి,ఆమనగలు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ,పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్,తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి,కాసు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల్ లోకల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై "జై బాపు-జై భీమ్-జై సంవిధాన్" ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర వెంకటాపూర్ తండాలో ప్రారంభించి పెద్దూరుతండా,దేవుని పడకలు, పడకల్, లింగరావుపల్లి గ్రామాలలో జెండాలను ఆవిష్కరించి ప్రజా ప్రభుత్వ పథకాలను గడప గడప కు రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని వివరిస్తూ పడకల్ లో ధాన్యం సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో %ఖుఎ%'%ం% చైర్మన్, %ూవీజ% డైరెక్టర్స్,తలకొండపల్లి



మండల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు సీనియర్ నాయకులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# దేవాదాయ భూముల తవ్వకాలను

### నిలిపివేయాలి: బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

**కల్వకుర్తి,ఏప్రిల్ 15,నవభూమి:**-కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామంలో ఉన్న రామగిరి దేవాలయ భూములకు సంబంధించిన గుట్టలను కొంతమంది కాంట్రాక్టర్లు ఇష్టారీతిన ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తున్నారు.ఇట్టి విషయంపై గ్రామస్తులు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు బిజెపి నేత తల్లోజు ఆచారి దృష్టికి తీసుకుపోగా ఆయన మంగళవారం రోజు రామగిరి దేవాలయ భూములను బిజెపి నాయకులతో కలిసి తవ్వుతున్న గుట్టలను పరిశీలించారు.వెంటనే సంబంధిత అధికారులు రఘుపతి పేట విలేజి సెక్రెటరీ స్థానికఎమ్మార్వో,సీఐ, ఎంపీడీవో కార్యాలయంలో కలిసి వెంటనే తవ్వకాలు నిలిపివేయాలని, ఇంత పెద్ద ఎత్తున తవ్వకాలు చేసి మట్టిని తరలిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే చూసి చూడనట్లుగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు,దేవాలయ భూములను రక్షించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. ప్రభుత్వం స్పందించని యెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్ బిజెపి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ జిల్లా కార్యదర్శి నర్సిరెడ్డి రామచంద్ర రెడ్డి నా రెడ్ల శేఖర్ రెడ్డి నరసింహ శ్యాంసుందర్ శ్రీశైలం సురేందర్ గౌడ్ నరేష్ చారి కృష్ణారెడ్డిగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## గుండూర్ గ్రామంలోని ఇద్దరు పిల్లల బాధ్యత నాదే:మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి,ఏప్రిల్ 15,నవభూమి:-**కల్వకుర్తి మండలం లోని గుండూరు గ్రామానికి చెందిన బోడ బీరప్పకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఇంటి పెద్ద బీరప్ప మృతి చెందడంతో భార్య,పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో పిల్లల్ని చదివించుకోలేని పరిస్థితిని గురించి కార్మిక సంఘం అధ్యక్షుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్ రావుద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ స్పందించి గుండూరు గ్రామంలోని బీరప్ప ఇద్దరి పిల్లలని చేర తీసి వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేసి,బీరప్ప ఇద్దరి మగ పిల్లల చదువుని తమ ట్రస్టు ద్వారా చదివించే బాధ్యత తీసుకుంటామని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,తలకొండపల్లిమాజీ జెడ్పిటిసి సభ్యులు,బిఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ తెలియజేయడం జరిగింది.

## ఉద్యోగాల భర్తీ ఏమైంది,కానరాని జాబ్ క్యాలెండర్

### తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు,బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు - దారమోని గణేష్



**కల్వకుర్తి,ఏప్రిల్ 15,నవభూమిన్యూస్ కల్వకుర్తిప్రతినిధి:-** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇస్తామన్న ?4000 నిరుద్యోగ భృతి హామీని మరియు 18 ఏళ్లు నిండిన యువతకు ఇస్తామన్న ఎలక్ట్రిక్ స్కూటీలు పంపిణీ మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎద్దేవా చేసిన బిఆర్ఎస్వి అధ్యక్షుడు దారమోని గణేష్.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన యూత్ డిక్లరేషన్ మరియు రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయని ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర కాలం అయినా ఇప్పటికీ రెండు లక్షల ఉద్యోగాలు కాదు కదా కనీసం 2000 ఉద్యోగాలు కూడా నింపకపోవడం విడ్డూరమని గణేష్ అన్నారు.భారత రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ప్రకటించిన ఉద్యోగాలకే నియామక పత్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందంటూ, నిరుద్యోగ యువతను కాంగ్రెస్ మోసం చేసిందని ,కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలను ఎండగట్టడం కోసం రాష్ట్రంలోని విద్యార్థులు, యువత ఈ నెల 27న వరంగల్ లో జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని దారమోని గణేష్ పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్,కృష్ణ,రమేష్, పెరుమాళ్ళ కృష్ణ, పరుశరాములు,రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి: ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**భూత్పూర్ నవభూమి:-:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం మద్దతు ధర ఇస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు .గ్రేడ్ ఏ రకానికి రూ. 2,320లు, గ్రేడ్ బి రకానికి రూ. 2, 300లు ఇచ్చి కొంటుందని తెలిపారు. వానాకాలంలో కొంతమంది రైతులు దళారులకు అమ్ముకొని తీవ్రంగా మోసపోయినట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికీ దళారులు రైతులకు డబ్బులు ఇవ్వలేదని తనకు సమాచారం ఉందని పేర్కొన్నారు. ధాన్యంలో తాలు, మట్టి పెడ్డలు లేకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కదిరె అశోక్ రెడ్డి, తహసీల్దార్ జయలక్ష్మి, మున్సిపాలిటీ కమిషనర్ నూరు నజీబ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవీన్ గౌడ్, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ గడ్డం రాములు, సీఈవో రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప మనసు చాటుకున్న 'పది' మిత్రులు.. స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**మరికల్ నవభూమి:-:** పదో తరగతి మిత్ర బృందం గొప్ప మనసు



చాటుకుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తమ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు. కష్టకాలంలో ఆర్థిక సాయం అందించిన ఆ మిత్ర బృందానికి స్నేహితుడి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మరికల్ గ్రామానికి చెందిన పి రాము అనారోగ్యంతో ఇటీవలే మరణించాడు. దీంతో రాము స్నేహితులు అతని కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. 1994-95 పదో తరగతి బ్యాచ్ మిత్ర బృందం ఆర్థిక సాయం కింద రూ. 22 వేలను రాము కుటుంబానికి అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. భవిష్యత్‌లో కూడా రాము కుటుంబానికి భరోసాగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలిసి చదువుకున్న మిత్రుడు మా మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, రవి, కమల్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, సురేందర్, మధు గౌడ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో 27 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



**కల్వకుర్తి,ఏప్రిల్ 15,నవభూమిన్యూస్ కల్వకుర్తిప్రతినిధి:-**కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డిసహకారంతో కల్వకుర్తి పట్టణానికి చెందిన 27 మంది లబ్దిదారులకు రూ. 9లక్షల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు గోరటి శ్రీనివాసులు, చిన్న, హన్మనాయక్, రవి,చిత్తరి శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,రేష్మ, నాయకులు పుస్తకాల రాహుల్, మిరియాల దామోదర్ రెడ్డి,పాండు రంగా రెడ్డి, శంకర్ నాయక్,కేశవులు, ప్రవీణ్,విక్కీ భాయ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీశైలం,పరశురాం శివ,లబ్ది దారులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది బిజెపి ప్రభుత్వం: తల్లోజు ఆచారి



**కల్వకుర్తి,ఏప్రిల్ 15,నవభూమి:-**కల్వకుర్తి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి క్రియాశీలక సభ్యుల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జాతీయ బీసీ కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారిమాట్లాడుతూ,,తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలలో బిజెపి విజయ దుందుభి మోగిస్తుందని ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని రాష్ట్రంలో దాదాపు సగం బిజెపి ఎంపీల పాలనలో ఉందని వచ్చే ఎన్నికల్లో పూర్తిగా తెలంగాణ రాష్ట్రం బీజేపీ వశం అవుతుందని భవిష్యత్తు బిజెపి దేనని దానికి అనుగుణంగా కృషి చేయాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు కల్వకుర్తి రూరల్ క్రియాశీలక సభ్యుల సమావేశం మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది,కల్వకుర్తి మున్సిపాలిటీ క్రియాశీలక సభ్యుల సమావేశం మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్ సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డి, సూర్య కృష్ణ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, పాలకూర రవి గౌడ్,నర్సిరెడ్డి, సురేందర్ గౌడ్, శ్యామ్, కృష్ణారెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్లు కృష్ణారెడ్డి, వివేకానంద, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, అంజన్ రెడ్డి,మాయని రాజశేఖర్, నాయకులు వెంకటేష్ యాదవ్, నరేష్ గౌడ్, బాలరాజు గౌడ్, దేవర్ల అంజి, కుంభం రాజశేఖర్, నాప శివ, శివకుమార్,శేఖర్ రెడ్డి వాకిటి శ్రీకాంత్, శ్రీరామదాసు మహేష్,అరవింద్ రెడ్డి లక్ష్మీనరసింహ, సంతోష్ నాయక్, తాళ్ల మహేష్, జిల్లా మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు

## రైలు నుంచి జారిపడి యువకుడు మృతి

**దేవరకద్ర నవభూమి:-** రైలులో నుంచి జారిపడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన దేవరకద్ర మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మహబూబ్‌నగర్ రైల్వే ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా అమరచింత పట్టణానికి చెందిన సురేందర్ కుమారుడు భరత్ కుమార్(28) మంగళవారం హైదరాబాద్‌కు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి బయల్దేరాడు. శ్రీరామ్ నగర్ రైల్వే స్టేషన్‌లో హైదరాబాద్ వెళ్లేందుకు రైలు ఎక్కి డోర్ దగ్గర నిలబడి ఉన్నాడు. ప్రమాదవశాత్తు దేవరకద్ర సమీపంలో రైలు నుంచి కిందపడి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రైల్వే ఎస్సై రాజు తెలిపారు.

## ఈదురుగాలుల బీభత్సం.. మహిళ మృతి

**మూసాపేట, నవభూమి:-** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట మండలంలో మంగళవారం సాయంత్రం ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఈదురుగాలుల వేగానికి ఏకంగా ఇనుప డబ్బానే గాలికి కొట్టుకొచ్చి ఓ మహిళపై పడడంతో అక్కడికక్కడే ఆమె దుర్మరణం చెందింది. మరోవైపు కురిసిన వర్షానికి పండించిన ధాన్యం ఆరబోయడంతో వర్షానికి కొట్టుకుపోయి రైతులకు తీరని నష్టం జరిగింది.మూసాపేట మండలంలోని వేముల గ్రామానికి చెందిన అయ్యమ్మ (50) ఇటీవల వరి పంటను కోసి వేముల కోజేంట్ పరిశ్రమ ముందు ఉన్న గ్రామ రోడ్డుపై ధాన్యాన్ని ఆరబెట్టారు. వరి ధాన్యాన్ని ఆరబోసి కాపలా ఉన్న అయ్యమ్మ ఈదురుగాలులతో కూడిన వర్షం రావడంతో వడ్లను కుప్పగట్టి పక్కకు నిలిచి ఉండేందుకు వెళ్ళింది. అయితే ఆ పక్కనే ఉన్న ఓ ఇనుప రేకులతో ఉన్న డబ్బా గాలికి వచ్చి పల్టీలు కొడుతూ ఆమెపై పడింది. చూసిన తోటి రైతులు అందరూ కలిసి ఆ డబ్బను పైకి లేపి చూశారు. కానీ అప్పటికే ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలిసి గ్రామస్తులంతా పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, తహసీల్దార్ రాజు సంఘటనా స్థలానికి చేరుకుని ఆమె మృతి పట్ల ఆరా తీశారు. వారి కుటుంబ సభ్యుల వివరాలను కూడా తెలుసుకున్నారు.